R. No. M. 3152.

12 పేజీలు అర్థణా

ప్రతిగ్రామం పత్రికలో నిండాలె. ప్రతిబిడ్డ చదువు కోవాలె, ఆనాడు—

# జమీన్ రైతు

లోకానికి అన్నం పెట్టేది నేను-

తిండిలేక మలమల మాడి చచ్చేది నేను-

—రైతు.

సంవత్సర చందా రు 3 — పల్లెల్లో ప్రకటన లందిం చాలంటే ఇదే—

సంపుటము 8 | శుక్రవారము 8—10—37. | సంచిక 41

# సేలంజిల్లాలో మధ్యపాన మారెమ్మకు అంపకాలు.

మధ్యపాన నిర్మూలనచట్టం ఈనెల 1 తేదీ సేలంజిల్లాలో అమలుపెట్టింది.

ఖూనీలు, హత్యలు, దొంగతనాలు మొదలైన అమానుష కార్యాలు చేయించే తాగుబోతు మారెమ్మ 30 తేది రాత్రి 8 గంటలకే ఈజిల్లా పొలిమేర దాటిపోయింది.

* * *

ప్రధానమంత్రి, తాగుబోతుమంత్రి, ప్రకటనమంత్రి, వారివారి కార్యదర్శులతోకూడా 1 తేదీ సేలంపట్టణంలో ప్రవేశించి కల్లు, సారాదుకాణాలున్న ప్రదేశాల్లో అంతా మంత్రించి, గాంధి మహాత్మని ఆజ్ఞ పెట్టి రక్షరేకులు కట్టారు.

* * *

ఉన్నట్లా కల్లు, సారాదుకాణాలున్న ప్రదేశాల్లో అంతా "ఇండియా టీ మార్కెటు ఎక్స్పన్షన్ బోర్డు" వారు టీ దుకాణాలుపెట్టింది 15 రోజులు టీ ఉచితంగా తాగిస్తామన్నారట. సందులోసందు- వీరి ప్రకటనాకూడా బాగా దబాయిస్తుందన్నమాట.

* * *

ఇదివరకు ఒక పెద్ద కల్లుదుకాణమున్న ప్రదేశంలోపెట్టిన టీదుకాణంలో ప్రథమకప్పు టీ డబ్బుపెట్టి కొన్నాడట ప్రధానమంత్రిగారు.

* * *

మస్తుగా తాగడానికి అలవాటుపడ్డ 75 మంది తాగుబోతు పోలీసు విగ్రహాలను జిల్లా పొలిమేరదాటించి వారికిబదులు తాగుడు నిరసించే ఎఱ్ఱబొట్టులవార్ని దింపారట-

ఇక తాగము అని ప్రమాణాలుచేసిన కొందర్నిమాత్రం యిక్కడే వుంచారట.

* * *

తాగుబోతు శాఖలో ఉన్న

| | |
|---|---|
| సర్కిలు యిన్స్పెక్టర్లు- | 8 |
| అసిస్టెంటు యిన్స్పెక్టరు- | 1 |
| సబ్ యిన్స్పెక్టర్లు | 20 |
| గుమాస్తాలు ... | 12 |
| బంట్రోతులు ... | 70 |

వీర్లను ఇతర జిల్లాలమీదకు తరిమారు. 3 సం॥లలో అన్నిజిల్లాల్లోవుండే ఈ ఉద్యోగగణమంతా ఏమవుతుందో!

* * *

30 తేది రాత్రి 8 గంటలకు మిగిలిన స్వదేశీ సారానంతా అగ్నిహోత్రుని పొట్లో పోసేసి గంజాయి, నల్లమందునంతా పరాయి జిల్లాలకు పంపారు. ఈ అగ్నిహోత్రుడు ఆనాడు సీమగుడ్డల్ను తగలబెట్టాడు; ఈనాడు స్వదేశీ సారాయినే తగులబెడుతున్నాడు. ఇతనికి విచక్షణున్నట్టు కనపడదు జమీందార్లమాదిరి.

సేలంలో - 30 తేది దృశ్యం



"పీత్వా పీత్వా పునః పీత్వా
యావత్పతతి భూతలే
పునరుత్థాయ వై పీత్వా
తస్య జన్మ నవిద్యతే"

"మనమున దెల్వి యున్నపుడు మాటువడుం బ్రమదంబు; మేనెఱుం గనియటు కైపుసేయ మదిగాంచు వివేకము; వీని రెంటి మ ధ్యను జెలువొందు నవస్థయె సుఖాస్పద జీవిత; మట్టి జీవితం బునకు గులామునై వెడలబుత్తు దినాలు ఖులాసగా సఖీ."

"పరమొ గిరమ్మొ దాని తలపై నొక దోసెడుమన్ను చల్లి సుం దరి లవలీ కపోలములుదాచిన ముద్దులు దొంగిలించి సం బరముగ కల్లు ద్రావుము; సమాజులు పూజలు జేయనేల? యె వ్వరయిన వచ్చినారె మృతివాటిక కేగిన పూర్వ యాత్రికుల్?"

——దువ్వూరి కోకిల పానశాల.

ఈ సారా తగలబెట్టడం మా జస్టీసు మిత్రులు చూస్తే కడుపు భగ్గుమంటుంది. వెనుక సీమగుడ్డలు తగులబెట్టడం చూచి "వృథాగా తగలబెట్టేదాని కంటే పేదవాళ్ళకి యివ్వరాదా" అనేవాళ్లు—

ఈ తగలబెట్టే దృశ్యంచూస్తే పేదవాళ్ళకి గంజినీళ్లకు బదులు సారానీళ్లన్నా తాగించరాదా అంటారేమో!

* * *

కల్లుసారా అంతర్థానమౌతుందనే ఉద్దేశంలో 15 దినాల ముందునుండే అక్కడ తాగుబోతులు విపరీతంగా తాగడం మొదలుపెట్టారట. అకారణంతో కల్లుధర 0-2-0 నుండి 0-12-0 లకు పెరిగిపోయింది. 30 తేది రాత్రి పెళ్లాలపుస్తెలు పూసలమ్మికూడ తెగతాగారట. కొందమందికి బంగారిపోగుగా కనుపట్టేవట. పాపం! కొందరుభోరుమనేడ్చారుట కూడా. ఈవీడ్కోలును కవిచిత్రకారుడు గాంధిమహాత్ముడు కనికరిస్తాడా? అప్పుడొకపిల్ల కనికరించాలసిందేగాని.

* * *

ఈ మధ్యపాననిషేధంవల్ల 1500 మంది సారా దుకాణందార్లకు, 15 వేల మంది కల్లుగీచేవాళ్లకు వృత్తిపోయింది. వీరిలో చేయువంటి జిల్లాబోర్డువారు రోడ్డు కూలీలుగా నియమించారు, రెండు వేలమంది యితరజిల్లాలలో కల్లుగీయటానికి వెళ్లారట. ఇక 13 వేల మందికి పనికల్పించాలె ప్రధానమంత్రిపుంగవులు.

* * *

ప్రపంచంపుట్టి 190 కోట్ల సంవత్సరాలయిందిరామకృష్ణసిద్ధాన్తి లెక్కప్రకారం. అనాటినుండి యీతాగుబోతుమారెమ్మ ఏకచ్ఛత్రాధిపత్యంతో చక్రవర్తులను ఋషిపుంగవులన్ను చెవులుపట్టుక ఆడిస్తున్నదే! ఏపర్వదినంలోగాని, ఏవిశ్వకార్యంలోగాని ఆమెదర్శనం లేకుండా ఒకక్షణం జరగదు. ఎందరు చక్రవర్తులు మారినా! ఎన్ని యుగాలు మారినా? ఎందరు మతప్రవక్తలు మారినా? ఎందరు మహాపురుషులు మారినా ఆమె నాట్యాలకేమి భంగంరాలేదు.

"చిన్నదుప్పచేదార్లు" అన్నట్లు ఈగోచిపాతలరాయుడు గాంధిమహాత్ముడు వచ్చి ఇన్నికోట్ల సంవత్సరాలుగా పీటవెట్టుకొని కూర్చొన్న యీమారెమ్మను తగినంత వ్యవధితో నోటీసు కూడా యివ్వకుండా 30 తేది అర్ధరాత్రికి పాపం! అదశాతన్ను ఒంటరిగా రాజగోపాలాచారిచేత మెడబట్టితోయించాడు.

ఊరూ పేరూ లేకుండా నిన్న మొన్నటిదాకా సంచరిస్తూ గ్రామాలమీదపడి దోచుకుంటూ ఈనాటికి జమీందార్లమని మీసాలు తిప్పుతూ ఆ మారెమ్మకంటే మహాభయంకర స్వరూపులైన యీ జమీందారి పద్ధతినే యీ మారెమ్మను దాటవంపడానికి ఎన్నికమిటీలు! ఎంత విచారణ! ఎంత దిగులుపడుతున్నాడో చూడు మన ప్రధానమంత్రి పుంగవుడు.

## నెల్లూరు చెర్వు

కలిగిరి రిజర్వాయరులో 22 అడుగులకు 17 అడుగులు నీరుండేటప్పుడు నెల్లూరుచెర్వులో 18 అడుగులకు 9 అడుగుల వ్వరమ్యారతేమే వుండేదట. ఈ 9 అడుగులలో 6 అడుగులు చౌడుపల్లెకు. సన్నయ భూములు చాలక శేష నీరికే మరు కారణ మంటారు ఇంజనీరుగారు!

—ఒకవిలేఖరి.

3 పేజీ కొరవ.

రైతు హక్కులను రెండువిధములుగా భంగము చేయుచున్నారు. మొదటిదేమన రక్షక్షేమములోని పదసముదాయములకు అపార్థములకల్పించుటవల్ల, రెండవది చట్టమునందు వారిహక్కులను విశదీకరించుటకు తగిన గ్రహితులనుకొనవలన చాలకహేతు వాదములు బయలుదేరెను. 1822 వ సం॥ 4, 5, రక్షక్షేమములు యీచిక్కులను తొలగించుటకు తెచ్చిరి. కాని వీటియందును రైతుయొక్క హక్కు చేతో నిర్ధారణచేయబడక గుడ్డిలో మెల్ల గ్రోస్తున్నట్లు ఓకవిధముగ రైతుహక్కు లిరియని స్మరించునట్లు చేసియున్నారు.

ఏండ్లపర్యంతము జరిగిన చట్టములవల్ల రైతు కేమియు లాభము చేకూరకపోవుట నిజము. వారి హక్కులుకూడ సంరక్షింపబడలేదని చెప్పవచ్చును. యీచట్టములన్నిటిలోను కూడ ఇంగ్లీషు వారి సాంప్రదాయములలోమాదిరి జమీందారుడు అరిని రైతునకు కల సంబంధమిట్టిదని గాని జమీందారు తీరువాను మొత్తమునకు శిస్తు అని గాని రైతును కౌలుదారని అర్థమునిచ్చు భావము గాని పొందుపరచ బడలేదు. దీనికిమారుగా రైతుసాగుచేసి శిస్తుచెల్లించవలెనని సంవత్సరములు భూమియందు నేరాయితీహక్కు కలిగియుండునని చెప్పబడియున్నది.

పర్లాకిమిడివారు హైకోర్టునిన భావములో పుంగనూరు జమీందారుగారు సనద్ పొందు కాలమున గవర్నమెంటువారిని రైతులు భూములమ్ముకొను హక్కు కలిగియుండలేదనియు కోర్టుద్వారా కీలకుగాను భూములను ఇతరులు వేలముచేయించ కూడదనియు, దానియందు నిర్వచింపవలెనని కోరినప్పుడు లివిన్యాబోర్డువారు యీక్రింది విధముగ చెప్పిరి.

# జలంత్రా రైతుల బాధలు.

18-9-37 తేదీని జలంత్రా ఎస్టేటు రైతులు యీవన్నంది జలంత్రాకోట కృష్ణచంద్రపట్నాయక్ గారి అధ్యక్షత క్రిందను పొంకేటులో మహాజనసభ జరిగింది యీక్రింది తీర్మానములు యేకగ్రీవముగా ఆమోదించబడినవి.

1. మునుపటి జలంత్రా యేస్టేటులోపుట్టి జలంత్రా తా॥ గ్రామాదులు మీదుగా అంగడ కొంకవలసు కాలువత్రవ్వింది నిల్పుచేసినకాలువను మరలభాగ్రత్తగా జలంత్రాకోట గంగాసాగరంవరకు త్రవ్వించుటకు యీసభవారు ప్రభుత్వము వారిని కోరుచున్నారు.

3. జలంత్రాయెస్టేటు రైతులు సహాతనం నుండి వ్యవసాయపరికరములున్న కంటచెరవున్న, పశువుల మేతకున్న ఉపయోగించుకొంటూవున్న కొండలు క్రొత్తగా రిజర్వుచేసి నిర్బంధిస్తూన్నారు. జలంత్రా తాలూకాలో అట్టి నిర్బంధములు లేకుండ తొలగించుటకు యీసభవారు ప్రభుత్వంవారిని కోరుచున్నారు.

"జమీందారు కోరిన కోరికలు కేవల అమానుషము. న్యాయవిరుద్ధముగాయున్నవి. జమీందారు రైతుయొక్క భూమినిసి తనకు అతడు సాగుచేయలేని స్థితియందున్నప్పుడు స్వాధీనం చేయవలెనని కోరినదానిని గూర్చి బోర్డువారు న్యాయబద్ధమును సక్రమమైన పద్ధతిని అతను రైతును భూమినుండి తొలగించవలెను."

నెల్లూరు యువజన

వ్యాయామ సంఘము.

పైసంఘము శ్రీ కవకయ్యగారి పుత్రులగు నవకంబాలు మొదలగువారిచే 1932 వ సంవత్సరమున స్థాపింపబడెను. 1933 సం వత్సరము నవ॥ రా॥ శ్రీ రావు బహదూర్ పి. వి. కృష్ణస్వామి డిస్ట్రిక్టుజడ్జీగారిచే సంఘ ప్రారంభోత్సవము జరుపబడినది.

అప్పటినుంచి సంఘము పెక్కుండ్రుసభ్యుల సాక్షించుకొని తనకర్తవ్యమును మిగుల ఉత్సాహముతో నిర్వహించుకొనుచూ వచ్చియున్నది. ఏటేట సంఘమునందున వ్యాయామపుపాటీలు జరుపబడు చున్నవి.

సంఘమందిరము పడిపోగా తిరుగ నిర్మించుట ఆవశ్యకమై చందాలప్రోగుచేసియు సంఘనిధివలనను మందిరమును కట్టించియున్నాము. కాని వ్యయము నిధిని మించినందుచే సహాయము పంపుచున్నాము.

ఈదాతచిత్తులగు మహాశయులెల్లరు తమకు తోచిన ధనసహాయముచేసి సంఘోన్నతికి తోడ్పడెదరుగాక యని ప్రార్థించుచున్నాము.

సంఘసభ్యత్వము ఉచితము. సభ్యులుకాగోరువారు సంఘమందిరమున 8 గంటలకు కార్యదర్శిని చూడవలయును.

వి. యస్. వెంకటనారాయణ,

బి ఏ (ఆనర్సు)

గౌరవ కార్యదర్శి.

# దర్శి కాంగ్రెసు సంఘము.

దర్శితాలూకా కాంగ్రెసు సంఘస్థాపనము జూలై 15 వ తేది చేయబడినది. అధ్యక్షులు సీలంరాజు పట్టాభిరామయ్యగారు. ఉపాధ్యక్షులు నాగినేని రామిరెడ్డిగారు, కార్యదర్శులు వి. అప్పారావుగారు, షేక్ దాదాసాహెబుగార్లు. కార్యక్రమము పాతవిధానములలో నెలకొల్పబడినది.

(ఒకవిలేఖరి)

బలిజపేటలో

తే 2 ది మహాత్ముని 69 వ జన్మదినోత్సవం జయప్రదంగా జరిగింది.

—మద్దిశెట్టి వెంకట్రావు.

కావలిగ్రామోద్యోగియులకు విజ్ఞప్తి.

మనతాలూకా గ్రామోద్యోగియ సమావేశము యీనెల తే24 ది ఆదివారమున కావలిలో శ్రీయుత కలికి మల్లారెడ్డి గారియొక్క ఆతురతిని వారియొక్క చిత్తరంజన హాలులో జరుగునుగాన గ్రామోద్యోగియు లెల్లరు యీసంఘమునందు సాదరాభిమానులకై యరుదెంచి సభను జయప్రదముగా జరుపకోరుచున్నాను సమావేశ కాలము నవర్తింపవలసిన పాటియములను నిర్ణయించుకొనుటకై కార్యనిర్వాహకసంఘసభ్యులున్ను అధ్యక్ష, ఉపాధ్యక్షులున్ను తే 28 ది సాయంకాలమున విచ్చేయ కోరుచున్నాము.

చింతా సుబ్రహ్మణ్యం

కావలిగ్రామోద్యోగుల సంఘ కార్యదర్శి.


• దక్షిణాత్యులకు ఒక దివ్య సందర్శనము •

లక్ష్మీవారి

రాధాకృష్ణ ——— శ్యామసుందర్

ఆంధ్రము. *  అరవము.

కావలెను

నటీనటకులు కావలెను. ఒడ్డూ, పొడుగూ, కీవి, *

శ్యామసుందర్ * విద్యగల ఉత్సాహవంతులు, కళోపాసకులు, ఫోటో * రాధాకృష్ణ *

అరవం * లతో దరఖాస్తు లంపవచ్చును. నియమిత కేంద్ర * ఆంధ్ర.

స్థలాల్లో పరీక్షానంతరము ఎన్నుకోబడుదురు

కళాకోవిదుల సహాయము.

కార్యశూరులు కార్యనిర్వాహకులు.

వివరములు

లక్ష్మీ సినిటోన్, లిమిటెడ్.

ఆంధ్ర బ్రాంచి: ఇన్నీసుపేట, రాజమండ్రి.

146 బ్రాడ్వే, మదరాసు.

దక్షిణజిల్లాలలో బ్రాంచి: తిరునల్వేలి.

